TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను, తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 104 | శనివారం 07-12-2024 | పేజీలు : 5 | వెల :4/-


### పోలీసు స్టేషన్లకు వచ్చి హడావుడి చేసే వారిని

# వదిలి పెట్టొద్దు

### - సీఎం రేవంత్



హైదరాబాద్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బంజారాహల్స్ పోలీసు స్టేషన్‌లో చేసిన హడావుడి, మాజీ మంత్రి హరీష్ రావును అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఉంచడం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల గృహ నిర్బంధాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలని ఇందుకు పోలీసులకు ఫ్రీ హ్యాండ్ ఇస్తున్నామని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తోన్న విజయోత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ మాట్లాడారు. పోలీసు స్టేషన్ కు వచ్చి ఝులుం ప్రదర్శిస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని వారిని ఎటువంటి పరిస్థిల్లోనూ వదిలిపెట్ట వద్దని రేవంత్ హెచ్చరించారు.

- ◆ బీఆర్ఎస్ నేతల తాజా అరెస్ట్‌లపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ◆ కొత్త పర్యాటక విధానంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష !

ఫిర్యాదు చేసేందుకు పోలీసుల చెంతకు వచ్చే వారిని గౌరవించాలని మర్యాదలు ఇచ్చి పుచ్చుకోవాలని వారు అమర్యాదగా వ్యవహరిస్తే వెనకా ముందు చూడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులెవరైనా సరే ఎంతటి వారైనా సరే పోలీసుల పట్ల మర్యాదగా వ్యవహరించాల్సిందేనని స్పష్టం చేశారు.నేరగాళ్లకు హోదాలు ప్రోటోకాల్స్ ఉండవని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తెలంగాణ కొత్త టూరిజం పాలసీని డిసెంబర్ 31లోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి దుబాయ్, సింగపూర్, చైనా వంటి దేశాలు అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు.పర్యాటక విధానం రూపొందించే అంశంపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. పర్యాటక రంగం అభివృద్ధికి రాష్ట్రంలో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ గత పదేళ్లలో ప్రత్యేకమైన పాలసీ లేకపోవడం వల్ల నష్టపోయాం. హైదరాబాద్ వాతావరణం 365 రోజులు బాగుంటుంది కాబట్టి అత్యుత్తమైన పాలసీని తయారు చేయాలని చెప్పారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవకాశం, ఆస్కారం ఉన్న ప్రాంతాల గురించి సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పర్యాటక అభివృద్ధి సంస్థ రూపొందించిన పర్యాటక ప్రాంతాలపై రూపొందించిన షార్ట్ ఫిలిమ్ ను ఆవిష్కరించారు. టైగర్ రిజర్వు ఫారెస్ట్ లను దేవాలయాలతో కనెక్ట్ చేయడం, రిజర్వు ఫారెస్ట్ ప్రాంతాల్లో పర్యాటకులు పెరిగేలా చూడాలన్నారు. ఉచిత బస్సు సౌకర్యం వల్ల టెంపుల్ టూరిజం గణనీయంగా పెరిగిందని, రొటీన్ టూరిజం కాకుండా కాన్సెప్ట్ టూరిజంపై దృష్టి సారించడం వంటి పలు అంశాలను సీఎం సూచించారు. పర్యాటకులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో మెగా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయడంపై అధ్యయనం చేయాలన్నారు. విమానాశ్రయం నుంచి 20 నిమిషాల్లో చేరుకునేలా కన్వెన్షన్ సెంటర్ ఉండాలని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక శాఖ స్థలాల లీజులపైన ఆరా తీసిన ముఖ్యమంత్రి వాటిపై

మిగతా 2లో

## విశాఖలో డీప్ టెక్ సదస్సు

- ◆ ముఖ్య అతిథిగా ఏపీ సీఎం చంద్రబాబు
- ◆ 1996లో ఐటీ గురించి మాట్లాడానని వెల్లడి
- ◆ ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నామని స్పష్టీకరణ
- ◆ నాలెడ్జ్ హబ్‌గా ఏపీని నిలపడమే లక్ష్యమని ఉద్ఘాటన



హైదరాబాద్: అత్యాధునిక సాంకేతికత%-%ఇనో-వేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట-ంలో శుక్రవారం నాడు గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫార్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇనో-వేషన్' సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవరె-న్స్' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెకా-లజీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది వివరించారు.

- 1996లో ఐటీ గురించి మాట్లాడిన నేను, ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది. ఐటీ రంగంపై ఎలాంటి అంచనాలు లేకపోయినప్పటికీ ముందుచూపు వల్లే ఆ రంగంలో మేటిగా నిలిచాం.

- నాడు పైసా ఖర్చు లేకుండా కేవలం భూమి మాత్రమే ఇచ్చి పీపీపీ విధానంలో హైటెక్ సిటీ నిర్మించాం.

- నాడు ఉమ్మడి రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావడానికి అమెరికా వెళ్లి ఐటీ పెద్దలను కలిసి భారతీయుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యం గురించి

మిగతా 2లో




### చేతిలో మొక్కజొన్న, వరి, సజ్జ కంకులతో..

## తెలంగాణ తల్లి రూపం ఇదే..!

హైదరాబాద్ : తెలంగాణ తల్లి విగ్రహం నమూనా బహిర్గతమైంది. ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను మార్చింది. అయితే ఈ విగ్రహం ఎలా ఉంటుందనే సస్పెన్స్ ఈరోజు వీడింది.బంగారు అంచుతో కూడిన పచ్చటి చీర, ఎరుపురంగు జాకెట్, నుదుటన తిలకంతో తెలంగాణ తల్లిని రూపొందించారు. తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో మొక్కజొన్న, వరి, సజ్జ కంకులు ఉన్నాయి. విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలిని చిత్రీకరించారు.తెలంగాణ సగటు మహిళను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ తల్లిని రూపొందించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గంగాధర్ ఈ చిత్రానికి రూపకల్పన చేశారు. ప్రముఖ శిల్పి రమణారెడ్డి బృందం కాంస్య విగ్రహాన్ని తయారు చేసింది. 17 అడుగుల ఈ విగ్రహాన్ని ఇప్పటికే సచివాలయ ప్రాంగణానికి తరలించారు.

- సగటు మహిళను దృష్టిలో పెట్టుకొని తయారు చేశామంటున్న ప్రభుత్వ వర్గాలు
- విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలి చిత్రీకరణ
- సచివాలయ ప్రాంగణానికి తరలించిన 17 అడుగుల విగ్రహం

## పార్లమెంట్ ఆవరణలో అరుదైన దృశ్యం



- మోదీ,ఖర్గేల అప్యాయ పలకరింత
- అంబేద్కర్ కార్యక్రమంలో మోదీ, ఖర్గే
- ఇద్దరి మధ్య అప్యాయ పలకరింత
- మనస్ఫూర్తిగా నవ్వులు చిందించిన నేతలు

న్యూఢిల్లీ : పార్లమెంట్ ఆవరణలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. పార్లమెంట్ వేదికగా, రాజకీయ సభల్లో ఎప్పుడూ పరస్పరం విమర్శలు చేసుకునే నేతలు ఒకేచోటకు చేరారు. ఈ క్రమంలో వారి మధ్య సరదా సంభాషణలతో నువ్వులు విరబూశాయి. ప్రధాని నరేంద్ర మోదీ, మల్లికార్జున్ ఖర్గే ఇద్దరు ఒకరితో ఒకరు సరదాగా ముచ్చటించుకుంటున్న

మిగతా 2లో



## ఎవరీ జులానీ.. సిరియాలో దాడుల వెనుక ప్రధాన శక్తి!

- సిరియాలో రెండో అతి పెద్ద పట్టణం అలెప్పోను స్వాధీనం చేసుకున్న తిరుగుబాటుదారులు
- వేలాది మంది తిరుగుబాటు దారులతో కలిసి హెచ్‌టీఎస్‌ను స్థాపించిన జులానీ
- అతి పెద్ద ప్రతిపక్ష సాయుధ దళానికి అధిపతిగా మారిన జులానీ

2లో

### విజ్ డమ్ స్కూల్ నుండి అదృశ్యమైన

# అక్షర ఆచూకీ లభ్యం



- 24 గంటల్లో కేసును చేధించిన మెట్ పల్లి పోలీసులు

- శభాష్ మెట్ పల్లి పోలీస్

**మెట్ పల్లి (మన వెలుగు) డిసెంబర్ 06 :** మెట్ పల్లి పట్టణంలోని విజ్ డమ్ పాఠశాలలోని హాస్టల్ లో ఉంటూ పదో తరగతి చదువుతున్న ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేట గ్రామానికి చెందిన విద్యార్థిని చింతల అక్షర గురువారం మధ్యాహ్నం పాఠశాల నుండి బయటకు వెళ్లి అదృశ్యమైంది. దీంతో పాఠశాల నిర్వహ కులు కుటుంబసభ్యులకు తెలిపారు. శుక్రవారం విద్యార్థిని తల్లిదండ్రులు మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి 24 గంటల్లోనే అక్షర నిజామాబాద్ లో ఉన్నట్లు గుర్తించారు. అక్షర క్షేమంగా ఉండడంతో విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం,డివిజన్ ప్రజలు ఉపిరిపీల్చుకు న్నారు.24 గంటల్లో కేసును ఛేదించిన మెట్ పల్లి పోలీసులను డివిజన్ ప్రజలు అభినందించారు.



## రేవంత్ రెడ్డి ఆదేశాలతో పని చేస్తే ఆ తర్వాత ఇబ్బందిపడేది మీరే: పోలీసులకు హరీశ్ రావు హెచ్చరిక

- కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని భావించవద్దని సూచన
- రేవంత్ రెడ్డి పాలన ఇందిరమ్మ ఎమర్జెన్సీని తలపిస్తోందని ఆగ్రహం
- పోలీసులతో రాజ్యమేలే ప్రభుత్వం మనుగడ సాధించలేదని హెచ్చరిక

2లో

# విశాఖలో డీప్ టెక్ సదస్సు

వివరించాను. - అప్పటి వరకు 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 నుండి 250 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించాం. నాడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్ ఎలా తీసుకొచ్చానో మీ అందరికీ తెలుసు.

- ప్రస్తుతం అందరం డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నాం. టెకా-లజీ అనేది ఒక విప్లవం లాంటిది.
- నేను స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే నను- ప్రశి-ంచారు. కానీ నేడు మన జీవితంలో టెక్నాలజీ భాగమైంది. ఐటీని ఉపయోగించుకోకపోయి ఉంటే ఆర్థిక వ్యవస్థలో మిగతా దేశాలతో పోటీ పడేవాళ్లం కాదు.
- ఇక డీప్ టెక్‌లో ఏఐ, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెరి-ంగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి విధానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఇప్పుడు ఎలా ఉపయోగించాలనేది ముఖ్యం.
- రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఇకపై ప్రతి 3 నెలలకు ఒకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తాం.
- భారతదేశంలో తప్ప ఏ దేశంలోనూ ఆధార్ విధానం లేదు. ఆధార్ అనుసంధానం చేయడం వల్ల అద్భుతాలు చూస్తున్నాం.
- ప్రధాని మోదీ భారతదేశాన్ని గర్వించేలా చేశారు. మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా మోదీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు.
- మారుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు మీరు గంట ప్రాతిపదికన లేదా మీకు నచ్చిన సమయంలో హైబ్రిడ్ మోడల్ లో పని చేయవచ్చు.
- ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలని బలమైన సంకల్పంతో ఉన్నాను. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెద్దమొత్తంలో డేటా ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమయంలోనే సరైన నిర్ణయాన్నితీసుకోవడానికి ఉపయోగపడుతుంది. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసేందుకు సందేశం పంపడంతో పాటు, పంట తెగుళ్లను గుర్తించవచ్చు.
- తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుమందులను తక్కువ సమయంలో పిచుకారీ చేయడంతో పాటు అనర్థాన్ని తగ్గించవచ్చు.
- డ్రోన్ ద్వారా నిఘా పెట్టి శాంతి భద్రతలు కాపాడటానికి, ఇంకా వైద్య సేవల కోసం కూడా ఉపయోగించి వైద్య ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు.
- ప్రస్తుతం మేము స్వర్ణాంధ్ర 2047 విజన్ సిద్ధం చేస్తున్నాము. అందులో 10 ప్రణాళికా సూత్రాలను ప్రధానంగా తీసుకొన్నాం. విజన్ ప్రకారం 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పని చేసి సాధిస్తాం.
- గత ఐదేళ్ల అసమర్థ పాలన వల్ల కొన్ని వారసత్వ సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దుతున్నాం.
- P4 విధానంతో పేదరికాన్ని రూపుమాపవచ్చు.
- దేశానికి జనాభానే ఒక ఆస్తి. జనాభా సమతుల్యత గురించి అందరూ ఆలోచన చేయాలి.
- కొరియా, జపాన్, యూరప్ దేశాల్లో జనాభా లేమి సమస్య తలెత్తింది. యువ జనాభా తగ్గిపోతుండడం... వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఆ దేశాలు కలవరపడుతున్నాయి.
- భారతీయ ఐటీ నిపుణుల్లో అత్యధికులు ఏపీ, తెలంగాణకు చెందినవారే ఉన్నారు. రానున్న రోజుల్లోనూ సాంకేతికరంగంలో తెలుగువారిదే పైచేయిగా నిలవాలి.
- జనాభా, సాంకేతికతను సక్రమంగా నిర్వహించినట్లయితే భారతదేశం ప్రపంచానికే సేవా కేంద్రంగా మారుతుంది.
- అధిక సంపద కలిగిన వారు పేదలను దత్తత తీసుకుంటే వారు కూడా ఉన్నత స్థాయిలోకి వస్తారు. తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. దీనికోసం అందరూ చేతులు కలపాలి. పేదరికాన్ని రూపుమాపి అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- డీప్ టెక్‌తో మనం ఉపాధి మార్గాలను సృష్టించగలం. సాంకేతికతను నమ్ముకుంటే ఉపాధికి కొదవ ఉండదు. డీప్ టెక్ ద్వారా సంపదను సృష్టించగలం. దీని కోసం మరిన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ లో ఉపాధిని సృష్టించడానికి కో-వర్కింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తాం.
- స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ విద్యా సంస్థలను తీసుకురాబోతున్నాం.
- నాలెడ్జ్ ఎకానమీకి భవిష్యత్ నగరంగా వైజాగ్ సిటీ నిలుస్తుంది.
- రాష్ట్రంలో నైపుణ్య గణన చేపట్టి స్కిల్స్ లేని వారికి శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలు చూపిస్తాం.
- విద్యుత్ రంగంలో 1998లోనే సంస్కరణలు తీసుకొచ్చాను. ఇప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలు తెస్తున్నాము.
- పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎవరైనా ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చు. గృహ అవసరాలకు పోను మిగిలింది గ్రిడ్ కు విక్రయించవచ్చు.

## పార్లమెంట్ ఆవరణలో
# అరుదైన దృశ్యం

వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్లమెంటు ఆవరణలో మహాపరినిర్వాణ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ఉప రాష్ట్రపతి జగదీప్ ధనడ్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

అనంతరం అక్కడ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పరస్పరం పలుకరించుకున్నారు. కాసేపు వారు ఆప్యాయంగా మాట్లాడుకోవడంతోపాటు నవ్వుతూ కనిపించారు. ప్రధాని మోదీ మల్లికార్జున ఖర్గే చేయి పట్టుకొని నవ్వుతూ కనిపించారు. వారిద్దరూ సరదాగా మాట్లాడుకుంటున్నట్లు కనిపించింది. వీరివెంట పార్లమెంట్ స్పీకర్, రాజ్యసభ చైర్మన్, మాజీ రాష్ట్రపతితో పాటు ఇతర నేతలు ఉన్నారు.

## జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభ మేళా

మహాకుంభ్ 2025ని భారత సాంస్కృతిక ఐక్యతకు ప్రపంచ చిహ్నంగా మార్చాలని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అనుకుంటోంది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య సారథ్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం భారీ రోడ్‌షో జరిగింది. రోడ్‌షో అనంతరం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శంగా నిలిచే ఓ అద్భుతమైన వేడుకగా మహాకుంభ్'ను అభివర్ణించారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్న్ 2025లో పాల్గొనాలని తెలంగాణ ప్రజలను ఆహ్వానించారు. అంతర్జాతీయ భాగస్వామ్యం, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ కార్యక్రమం చారిత్రాత్మకంగా నిలిచిపోయేందుకు ప్రభుత్వం గణనీయమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. మహాకుంభ్ భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగి ఉందన్నారు. ప్రయాగ్ రాజ్ మహాకుంభ్న్ 2025కు 45 కోట్ల మందికి పైగా యాత్రికులు, సాధువులు, సన్యాసులు, పర్యాటకులను ఆహ్వానించే అవకాశం ఉందని, ఇందుకోసమని సన్నాహక ఏర్పాట్లను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సకాలంలో పూర్తి చేసింన్నారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమున, సరస్వతి నదుల సంగమం పవిత్ర ఒడ్డున మహాకుంభ్ జరుగుతుందని, మానవాళికి అసంపూర్ణ సాంస్కృతిక వారసత్వంగా యునెస్కో గుర్తించిన మహాకుంభ్ 12 సంవత్సరాల విరామం తర్వాత మరోసారి పవిత్ర భూమి ప్రయాగలో జరుగుతోందని తెలిపారు. ఇది పరిశుభ్రమైన, ఆరోగ్యకర, సురక్షిత, డిజిటల్ మహాకుంభ్ అవుతుందని, ప్లాస్టిక్ రహిత మహకుంభ్ గా ప్రకటించడం ద్వారా పర్యావరణహిత కార్యక్రమంగా దీనిని మార్చాలని ప్రతిన పూనామని, ఇందులో భాగంగా మేళా ప్రాంతంలో వివిధ దోన్నపట్టాల విక్రయదారులకు దుకాణాల ఏర్పాటుకు అవకాశం కల్పించామన్నారు. పరిశుభ్రతపై చర్చించడానికి 400 పాఠశాలల ప్రిన్సిపాళ్ళతో సమావేశాలు జరిపామని, 4 లక్షల మంది పిల్లలకు స్వచ్ఛ మహకుంభంపై సమాచారం ఇచ్చామన్నా రు. ప్రయాగ్‌రాజ్ జనాభా కంటే ఇది 5 రెట్లు ఎక్కువ అని, అలాగే హర్ ఘర్ దస్తక్ ప్రచారం కింద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత పర్యావరణం అనే సందేశాన్ని ప్రతి ఇంటికి పంపిస్తామని ఆయన చెప్పారు. మహాకుంభమేళా 2025ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని తెలిపారు. ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ మహాకుంభమేళాకు సన్నాహాలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. యాత్రికులు, సాధువులు, మహాకుంభ్ లో కల్పవాస్‌ని చూసే వారు, పర్యాటకులకు ఆరోగ్య సంరక్షణ ఏర్పాట్లు చేయడం లాంటివి ఇందులో ఉన్నాయన్నారు. పెద్ద సంఖ్యలో స్పెషలిస్టు వైద్యులను అందుబాటులో ఉంచారు. పరేడ్ గ్రౌండ్ వద్ద 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. 20 పడకలతో మరో రెండు ఆసుపత్రులు, 8 పడకల చిన్న ఆసుపత్రులను కూడా సిద్ధం చేశారు. మేళా ప్రాంతం, ఆరైల్ వద్ద రెండు 10 పడకల ఐసీయూలను ఆర్మీ హాస్పిటల్ ఏర్పాటు చేసింది. ఈ ఆసుపత్రుల్లో 24 గంటలూ వైద్యులు విధులు నిర్వహిస్తారు. మొత్తం 291 మంది ఎంబీబీఎస్ వైద్యులు, స్పెషలిస్టులు, 90 మంది ఆయుర్వేద, యునాని నిపుణులు, 182 మంది నర్సింగ్ సిబ్బంది ఉంటారు. అంతేకాదు ఈ ఆసుపత్రుల్లో పురుషులు, స్త్రీలు, పిల్లలకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. డెలివరీ గదులు, అత్యవసర వార్డులు, వైద్యుల గదులు కూడా అందుబాటులో ఉంటాయి. దైవిక, గొప్ప, డిజిటల్ మహా కుంభ్ నిర్వహించడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రత్యేక వెబ్‌సైట్, యాప్‌ను ప్రారంభించడం, 11 భాషల్లో ఏఐ ఆధారిత చాట్‌బాట్, వ్యక్తులు వాహనాల కోసం క్యూర్ ఆధారిత పాస్‌లు, బహుభాషా డిజిటల్ లాస్ట్-అండ్-ఫౌండ్ సెంటర్, పరిశుభ్రత, గుడారాల కోసం ఐసిటి పర్యవేక్షణ, స్థలం, సదుపాయాల కేటాయింపు కోసంప్రాజెక్టుల పర్యవేక్షణ కోసం లైవ్ సాఫ్ట్‌వేర్, ఇన్వెంటరీ ట్రాకింగ్ సిస్టమ్, గూగుల్ మ్యాప్స్ ద్వారా అన్ని ప్రాంతాల అనుసంధానం వంటి సన్నాహాలను ప్రభుత్వం చేసిందన్నారు.

# కేసీఆర్‌ను గౌరవిస్తేనే... రేవంత్‌ను గౌరవిస్తాం: కేటీఆర్

- రేవంత్ నుంచి నేర్చుకోవాల్సిన స్థితిలో కేసీఆర్ లేరన్న కేటీఆర్
- తెలంగాణ తల్లి విగ్రహ స్వరూపాన్ని ఎందుకు మార్చారని ప్రశ్న
- అంబేద్కర్, పీవీ విగ్రహాలను రేవంత్ పట్టించుకోవడం లేదని విమర్శ

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటికి హద్దు, అదుపు లేకుండా పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ నుంచి నేర్చుకోవాల్సిన స్థితిలో తమ అధినేత కేసీఆర్ లేరని చెప్పారు. కేసీఆర్ ను రేవంత్ గౌరవిస్తేనే... రేవంత్ ను తాము గౌరవిస్తామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు సోనియాను బలిదేవత అన్న రేవంత్... ఇప్పుడు ఆమెను తెలంగాణ తల్లి అంటున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేసినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహ స్వరూపాన్ని ఎందుకు మార్చారని అడిగారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా గత ప్రభుత్వ నిర్ణయాలు మారిపోవాలా? అని ప్రశి-ంచారు. ఇందిరాగాంధీ ఏర్పాటు చేసిన భారతమాత రూపాన్ని వాజ్ పేయి మార్చలేదని అన్నారు. అంబేద్కర్, పీవీ నరసింహారావుల విగ్రహాలను రేవంత్ పట్టించుకోవడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కూడా రేవంత్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు అంటే రేవంత్ ఇంట్లో జరిగే కార్యక్రమం కాదని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఆహ్వానం తమకు మ్యాటర్ కాదని... తెలంగాణ తల్లి తమకు మ్యాటర్ అని అన్నారు. రేవంత్ ప్రతిష్ఠిస్తోంది తెలంగాణ తల్లి విగ్రహాన్నా? కాంగ్రెస్ తల్లి విగ్రహాన్నా? అని ప్రశ్నించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన నడవడం లేదని... ఇందిరమ్మ ఎమర్జెన్సీ నడుస్తోందని చెప్పారు.

అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సంక్షోభం, లగచర్ల ఘటన, గురుకులాలు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలపై అసెంబ్లీలో నిలదీస్తామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహనీయున్ని నిర్బంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్. . కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశామని,. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు.

ఈ రేవంత్ ప్రభుత్వ కనీసం అంబేద్కర్ దండ వేసేందుకు కూడా అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశి-ంచారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతారని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశి-ంచారు. ప్రభుత్వం మారినప్పుడల్లా లోగోలు, నంబర్ ప్లేట్లు మారాలా అని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ తల్లి విగ్రహాలు పెట్టుకున్నారని చెప్పారు. నాలుగేండ్ల తర్వాత ఎక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలో.. ఎక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ఉండాలో అక్కడికి పంపిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని, ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ఇందుకు ప్రజలే తగిన విధంగా బుద్ధి చెపుతారని కెటిఆర్ హెచ్చరించారు.

# ఎవరీ జులానీ.. సిరియాలో దాడుల వెనుక ప్రధాన శక్తి!

గత కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్న సిరియాలో మరోసారి తిరుగుబాటు తారాస్థాయికి చేరుకోవడంతో సంక్షోభం ముసురుకుంటోంది. ఆ దేశాధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు దారులు విజృంభిస్తున్నారు. మూడు రోజుల్లోనే సిరియాలో రెండో అతి పెద్ద పట్టణం అలెప్పోను తిరుగుబాటుదారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ దాడుల వెనుక ఉన్న ప్రధాన సూత్రధారి అబు మహ్మద్ అల్ జులానీ ఎవరు..? అతడి నేపథ్యం ఏమిటి ? అనే చర్చ జరుగుతోంది. అలెప్పో నగరంపై తాజా దాడి వెనుక ఒకప్పటి అల్ ఖైదా అనుబంధ సంస్థ హయాత్ తహరీర్ అల్ షమ్ (హెచ్‌టీఎస్)ది కీలక పాత్ర కాగా, సిరియాలోనే అత్యంత పటిష్ఠమైన తిరుగుబాటు దళమిది.

దీని అధిపతే అబు అమ్మద్ అల్ జులానీ. జులానీ గతంలో జరిగిన రష్యా దాడుల్లో మృతి చెందాడని అంతా భావించారు. అయితే ప్రస్తుతం హెచ్‌టీఎస్‌ను అతనే ముందుండి నడిపిస్తుండటంతో జులానీ మృతి చెందాడని వచ్చిన వార్తలు అనీ- అవాస్తవమేనని తేలింది. జులానీ పూర్వీకులు సిరియాకు చెందిన వారు కాగా, ఆయన తండ్రి అహ్మద్ హుస్సేన్ అల్ షారా సౌదీ అరేబియాలో పెట్రోలియం ఇంజినీర్‌గా పని చేశాడు.

1982లో సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో జులానీ జన్మించగా, ఆ కుటుంబం 1989లో మళ్లీ సిరియాకు వచ్చి డమాస్కస్‌లో స్థిరపడింది. అక్కడే పెరిగిన జులానీ 2003లో ఇరాక్ వెళ్లి అక్కడ అల్ ఖైదాలో జాయిన్ అయ్యాడు. 2006లో అమెరికా దళాలు అతన్ని అరెస్టు చేయగా, ఐదేళ్ల తర్వాత విడుదలయ్యాడు. తర్వాత తిరిగి సిరియాకు చేరుకుని అల్ ఖైదా శాఖను జులానీ ప్రారంభించాడు. అల్ నర్సా ఫ్రంట్ ను ఏర్పాటు చేసి ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న ఇడ్లిబ్ లాంటి ప్రాంతాల్లో బలమైన శక్తిగా ఎదిగాడు. ఆ తర్వాత అల్ ఖైదాతో విభేదాల కారణంగా దానికి దూరంగా జరుగుతూ సిరియా సరిహద్దులో తన బలాన్ని జులానీ పెంచుకున్నాడు. 2016లో అలెప్పో నగరంలో తిరుగుబాటు దారులపై సాయుధ బలగాలు దాడులకు దిగడంతో వారంతా ఇడ్లిబ్ వైపు కదిలారు. అదే సమయంలో తన అల్ నర్సా గ్రూప్‌ను జులానీ .. ఫతేహ్ అల్ షామ్‌గా మార్చి వేలాది మంది తిరుగుబాటు దారులతో కలిసి 2017లో హెచ్‌టీఎస్‌ను స్థాపించాడు. పలు ఉగ్ర సంస్థలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి. అసద్ నిరంకుశ ప్రభుత్వం నుంచి సిరియాను విముక్తి చేయడమే తమ లక్ష్యమని హెచ్‌టీఎస్ చెబుతూ.. సిరియా నుంచి ఇరానియన్లను బహిష్కరించి ఇస్లామిక్ చట్టం ప్రకారం నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని హెచ్‌టీఎఫ్ లక్ష్యంగా పెట్టుకుంది. అధ్యక్షుడు అల్ అసద్ వ్యతిరేకులందరీ- ఏకతాటిపైకి తీసుకొని వస్తూ జులానీ హెచ్‌టీఎస్‌పై ఉన్న అల్ ఖైదా ముద్రను తొలగించే ప్రయత-ం చేస్తున్నాడు. తన ఆధీనంలో ఉన్న ప్రాంతాల్లో పౌర పాలనపై హెచ్‌టీఎస్ దృష్టి పెట్టి మైనార్టీలకు చేరువయ్యే ప్రయతం చేసింది. ఈ క్రమంలో సిరియాలో అతి పెద్ద ప్రతిపక్ష సాయుధ దళానికి అధిపతిగా జులానీ పేరు ప్రపంచ స్థాయిలో మారుమోగుతోంది.

# ఇక బెన్ ఫిట్ షోలకు నో పర్మిషన్..

టాలీవుడ్‌కు బిగ్ షాక్ తలిగింది. తెలంగాణలో ఇకమీదట బెనిఫిట్ షోస్‌కు అనుమతులు ఇవ్వబోమని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టంచేశారు. పుష్ప-2 సినిమా కోసం రాష్ట్ర ప్రభుత్వం బెనిఫిట్ షోలకు అనుమతినివ్వగా.. బుధవారం రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్లలో రాత్రి 9 గంటల ప్రాంతంలో ఫ్యాన్స్ కోసం బెనిఫిట్ షో వేశారు. ఆ టైంలో అనుకోకుండా అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో సహా సినిమా చూసేందుకు సంధ్య థియేటర్కు వచ్చారని విషయం తెలిసి ఫ్యాన్స్ ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఓ మహిళ మృతిచెందగా, ఆమె కొడుకు ప్రస్తుతం కిమ్స్ ఆస్పత్రిలో చావుబతుకుల మధ్యలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ విషాద ఘటన నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతిని నిరాకరించినట్లు సమాచారం.

అలాగే కోట్లాది రూపాయిలు కలెక్షన్లు వచ్చాయంటున్న చిత్ర యూనిట్ కనీసం చనిపోయిన మహిళ కుటుంబానికి కనీసం రూ 25 లక్షలు ఇచ్చి ఆదుకోలేరా అంటూ కోమటిరెడ్డి ప్రశ్నించారు.. ఇంత దుర్ఘటన జరిగితే కనీసం ఆ చిత్ర హీరో ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధకరమన్నారు..

## పోలీసు స్టేషన్లకు వచ్చి హడావుడి చేసే వారిని వదిలి పెట్టొద్దు : సీఎం రేవంత్

సమగ్ర నివేదిక తయారు చేయాలని అదేశించారు. లీజు ముగిసినా ఖాళీ చేయని వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇకనుంచి మంచి గుర్తింపు ఉన్న కంపెనీలకు మాత్రమే పర్యాటక స్థలాలను లీజుకు ఇవ్వాలని సూచించారు. ఖాళీ చేయబోయే ఉస్మానియా ఆసుపత్రి హెరిటేజ్ భవనాన్ని మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. చార్మినార్ కు పర్యాటకులు పెరిగేలా అక్కడ పరిస్థితులు కల్పించాలని.. సొంత కాళ్లపై నిలబడేలా టూరిజం శాఖ కసరత్తు చేయాలన్నారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, టూరిజం ఎండీ ప్రకాష్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చెప్పిందే చేస్తున్నాం.. పిట్టకథలు బిఆర్ఎస్ నేతలకే సొంతం:ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని, అందుకోసమే అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుండి ఏడాదిలోపు అనేక సంక్షేమ కార్యక్రమాలు, 6 గ్యారెంటీల అమలు, రైతుల బాధలు, పేదల సంక్షేమం కోసం నిత్యం పాటుపడుతున్నామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి శుక్రవారం నల్లగొండ జిల్లా, బ్రాహ్మణవెల్లెంల ఉదయసముద్రం ప్రాజెక్టును పరిశీలించి మంత్రి పొన్నం సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కల ఉదయసముద్రం ప్రాజెక్టు అని, నాటి నుండి నేటివరకు అవిశ్రాంతంగా 17 ఏళ్లపాటు ఈ ప్రాజెక్టు కోసం నిత్యం కృషి చేసిన మహనీయుడ, ఆయన కృషే నల్లగొండ జిల్లా రైతులకు రేపటి నుండి సాగునీరు అందించబోతోందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ప్రతిపక్షం చేస్తున్నట్టుగా పిట్టకథలు, మాయమాటలు బిఆర్ఎస్ నాయకులకే సొంతం అని, అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను పిట్టకథలు, మాయమాటలు చెప్పి పదేళ్ల పరిపాలన సాగించారని, అయినప్పటికీ లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్ని ంచారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నిర్మూలన,ప్రజలకు సంక్షేమ పాలన అందించకుండా కెసిఆర్ కుటుంబం బాగుపడిందని, అధికారం కోల్పోవడంతో ఆ కుటుంబంలోని సభ్యులంతా ఉద్యోగాలు పోయాయన్నంత దిగాలుతో రాష్ట్రంలో పర్యటిస్తూ ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి మాటలను ప్రజలు నమ్మబోరని, నిజం తెలుసుకాబట్టే సంక్షేమ పాలన అందించే కాంగ్రెస్‌కు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో పట్టం కట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజునుండే ఆరు గ్యారెంటీల పథకాల్లో ఒకటైన ఆర్టీసి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటుకు ఇలా ఒక్కొక్కటిగా పథకాలను అమలు పరుస్తూ ప్రజలకు చేరువవుతన్నామని అన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజల గుండెల్లో నిలుచిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. తప్పుడు సమాచారంతో ప్రజలకు చేరవేయాలన్న అసత్యపు ఆలోచనతో బిఆర్ఎస్ ఉద్యమాలు నిర్వహిస్తోందని విమర్శించారు. మంత్రుల వెంట నకిరేకల్ ఎంఎల్ఎ వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పితోపాటు ఇంజనీరింగ్, రెవెన్యూ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, శనివారం బ్రాహ్మణవెల్లెంలలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాపకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు.

## రేవంత్ రెడ్డి ఆదేశాలతో పని చేస్తే ఆ తర్వాత ఇబ్బందిపడేది మీరే: పోలీసులకు హరీశ్ రావు హెచ్చరిక

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు పని చేస్తే ఆ తర్వాత ఇబ్బందిపడేది వారేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పోలీసులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని భావించవద్దన్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుంచి రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఆయనను పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి పాలన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు చెబుతున్న మార్పు... నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, రాజ్యాంగ ఉల్లంఘనలేనని ఎద్దేవా చేశారు. పోలీస్ స్టేషన్లనీ- కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారిపోయాయని విమర్శించారు. ఎఫ్ఐఆర్‌లు పోలీస్ స్టేషన్లలో కాకుండా గాంధీ భవన్‌లో తయారవుతున్నాయని ఆరోపించారు. ఎవరి మీద ఏ సెక్షన్లు పెట్టాలి... ఎవరిని అరెస్ట్ చేయాలో గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వస్తున్నాయన్నారు. ప్రతిపక్షంపై ముఖ్యమంత్రి పగబట్టినట్లుగా ఉందన్నారు. ఇది ప్రజాపాలన కాదు... రాక్షస పాలన అని మండిపడ్డారు. ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ఒక్క మంచి పనైనా చేశారా? అని నిలదీశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు... కానీ ఏడో గ్యారెంటీగా రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు.

ఏ నిరుద్యోగ యువతకు మాట ఇచ్చారో అదే నిరుద్యోగుల వీపులను అశోక్ నగర్‌లో పగులగొట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి గిరిజనులపై దాడి చేసి జైళ్లలో నిర్బంధించారన్నారు. రేవంత్ పాలన నాటి ఇందిరమ్మ హయాం నాటి ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. ఇందిరమ్మ లాంటి వాళ్లను కూకటివేళ్లతో పెకిలించిన దేశం మనది అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. పోలీసులతో రాజ్యమేలితే ప్రభుత్వం మనుగడ సాధించలేదని హెచ్చరించారు.

## తెలంగాణ ప్రభుత్వానికి ఊరట... గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదన్న సుప్రీంకోర్టు

- గ్రూప్-1 రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- పిటిషనర్లు క్వాలిఫై కానందున మెయిన్స్ వాయిదా అవసరం లేదన్న కోర్టు
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం

గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది.

ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది.

# ముసుగు వేయొద్దు!



అసలే శీతకాలం.. దానికి ఫెంగల్ తుఫాను తోడవ్వడంతో 'చలి పులి' పంజా విసురుతున్నది. తేలికపాటి వర్షం కూడా కురుస్తుండటంతో.. చలి తీవ్రత మరింత పెరుగుతున్నది. దాంతో రాత్రయ్యిందంటే.. చిన్నాపెద్దా అంతా ముసుగు తన్ని పడుకుంటున్నారు. అయితే.. ఇలా తెల్లవార్లూ ముఖం నిండా దుప్పటి కప్పుకొని పడుకోవడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇలా చేయడం వల్ల అనేక సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. బెడ్‌షీట్‌తో ముఖం అంతా కవర్ చేసుకుంటే.. శ్వాస సమస్యలు ఏర్పడతాయనీ, ఫలితంగా గుండె కొట్టుకోవడంలోనూ మార్పులు వస్తాయనీ చెబుతున్నారు. శరీరానికి కావాల్సిన ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందక.. గుండె సమస్యలు తలెత్తవచ్చు. ఆరోగ్యవంతుల్లోనూ తలనొప్పి, వాంతులు, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయనీ, క్రమక్రమంగా ఆస్తమాకూ దారితీయొచ్చని చెబుతున్నారు. అంతేకాదు.. చలికాలంలో ఎక్కువగా బ్లాంకెట్లు, మందపాటి రగ్గులు వాడుతుంటారు. వీటిని ఉతకడం కష్టం కాబట్టి.. రెండుమూడు వారాలకు ఒకసారి ఉతకడానికి వేస్తుంటారు. దీంతో అవి మురికి కూపంగా, క్రిములకు అడ్డాగా మారిపోతాయి. వాటితో ముఖం నిండుగా కప్పుకొని పడుకుంటే.. శ్వాస సంబంధ సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. అందుకే.. రాత్రిపూట పూర్తిగా ముఖాన్ని కప్పుకొని పడుకోవద్దని సూచిస్తున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 06 :**ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మల్లంపల్లి ,పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు ఆకస్మిక తనకి చేశారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వారికి, అర్హులైన వారందరికీ, సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించాలని సిబ్బం దిని ఆదేశించారు. అన్ని జాతీయ కార్యక్రమాల్లో లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం చేస్తే, శాఖ పరమైన చర్యలు ఉంటా యని సిబ్బందికి తెలిపారు. అటు తరువాత అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి సాం మరియు మామ్ పిల్లల గురించి ఆరా తీసి అంగన్వాడి పిల్లలకు బాలా మృతం వంటి పోషకాహార ఆహారాన్ని అందించాలని, పోషకాహార ప్రాముఖ్యతపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతులైన పిల్లలుగా తీర్చిదిద్దాలని అంగన్వాడి టీచర్కు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. శ్రీకాంత్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**ములుగు ప్రతినిధి( మన వెలుగు) డిసెంబర్ 06 :**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ . సెంటర్లోని శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహనీ యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యాసం మహేష్ మరియు మాదిగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు యాసం రమేష్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. కాంగ్రెస్ పార్టీ కిరణ్ కుమార్ వర్మ పాల్గొని. మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశంలో అన్ని సామాజిక వర్గాలకు సమానంగా హక్కులు కల్పించారు. అంబేద్కర్ ఆశయాలను ఆలోచనలను మన భావితర్యాలకు తెలియజేసే దిశగా మనమందరం కృషి చేయాలని అంబేద్కర్ మనందరికీ దిక్సూచిగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో తిప్పనపల్లి రాంబాబు. తోకల అంజి బాబు. కోకిల మల్లికార్జున. చెన్నం నరేష్. కోకిల సాయి. తోకల శివ,సువ్వ వెంకటేష్ కోకిల లక్ష్మీనారాయణ,కోకిల మాణిక్యం,బంటు నరసింహారావు,గుద్దేటి చంటి,కంపెల సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 06 :**మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిగొండ యకంతం వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది అదేవిధంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, ములుగు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు,హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ్ల జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్రెడ్డి,సీనియ ర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి వీర స్వామి,బాసరికారి హరికృష్ణ, కొండల్ రెడ్డి, రాచకొండ సోమయ్య, మండల యూత్ అధ్యక్షులు జంగం భానుచందర్,పల్లె శోభన్ బాబు,యుగంధర్ రెడ్డి, నక్క శీను,తదితరులు పాల్గొన్నారు.

## భర్తగా భార్యకు ప్రేమనందించడం మగవారి పురుష లక్షణం

## భాజపా దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 06 :** యుక్త వయసులో పెళ్లి అనేది అత్యంత వేగవంతమైన దిగా ఎదుగుదలలలో చాలా నెమ్మదిగా ఉంటుందని భాజపా దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకలకు భాజపా నాయకులు కొండ ప్రశాంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెళ్లి అనంతరం మనం లేకుండా జీవించలేమని భయపడే భార్య మనసు ముసుగును తొలగించడం భర్తగా ప్రేమనందించడం మగవారి పురుష లక్షణంగా పేర్కొంటూ వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్ల జీవితాల్లో వెలుగులు నింపుతూ ముందుకు సాగాలని దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డితోపాటు భాజాప నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

- అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

- ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 06 :**మండల పరిధిలోని అయ్యవారిపేట పంచాయతీ ముందు అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఎమ్మార్పీఎస్, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు. కాపెడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది. పాఠశాల ఉపాధ్యాయులు, దళిత సంఘాల నాయకులు. అంబేద్క ర్ వాదులు. పాల్గొని అంబేద్కర్ గారికి నివాళు లర్పించిన సీనియర్ నాయకులు బలుసుపాటి రాజు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి,ఎమ్మార్పీ ఎస్ మండ ల ఉపాధ్యక్షులు లేగల.రవి, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్, మండల కోశాధికారి కీసరి.రాజు,ఏం ఎస్ పి. మండల పేట సమ్మలు, కార్న్ ఓంకార్,కాపేడు యానిమే టర్, కేసరి.ప్రసాద్, కాపేడు మండల కోఆర్డినేటర్,గొంది. కామేష్, రమాదేవి, ధర్మవరం ఎం పి యు పి ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్,స్వరూప తదితరులు పాల్గొని అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం చేయాలి అన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి. వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయునికి ఘననివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,కుల వ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత కోట్లాది ప్రజల జీవితాలకు మానవీయ హుందాను నిరాకరించా యి. ఇలాంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరం చేసిన అగ్రకుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో 'మహాద్ చెరువు' పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది భారతదేశంలోనే మొదటి మానవ హక్కుల ఉద్యమం దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక కుట్రల వలన అవి ఆచరణ సాధ్యం కానప్పటికీ నేటి రిజర్వేషన్ వ్యవస్థకు మూలమై నవి 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారత్' అనే పత్రికలో తిలక్ అంటరానివాడిగా పుట్టి ఉంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అనేవాడు కాదు, అస్పృశ్యతా నివారణ నా ధ్యేయం, నా జన్మ హక్కు అని నినదించేవాడని రాశారు. అంబేద్కర్ రాకతో అణచివేతపై దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయ స్థాయికి విస్తరించాయి. అవి 'బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో అందరిని సంఘటితం చేశాయి. అస్పృశ్యత, అంటరానితనం వంటి సమస్యల పరిష్కారంలో గాంధీతో అంబేద్కర్ విభేదించారు. అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కారం దొరకదని భావించారు. అందుకే వీరికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను పొందు పరిచారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించారు. మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రాశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి 'భారత రాజ్యాంగ పిత'గా వెలు గొందాడు. పీడనకు గురైన వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్స్ కల్పించాడు. అగ్రకులాల కుట్రలు వేదించి అందిరికీ ఓటు హక్కును కల్పించి, రాజకీయ సమానత్వం సాధించాడు. స్వాతం త్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడారు ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలకు సబబైన పరిష్కారం చూపారు జీవిత చరమాంకంలో అంబేద్కర్ 'నా పుట్టుక నా చేతిలో లేదు కానీ, నా చావు నా చేతిలో ఉంది' అని ప్రకటించి హిందూ కూడిన బౌద్ధాన్ని స్వీకరించారు. 1956 డిసెంబర్ మతాన్ని వీడి మానవీయ విలువలతో 6న తుది శ్వాస విడిచారు. నేడు ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే. అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తుంది. ఆయన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంతరాలపై లక్ష పేజీల సాహిత్యాన్ని మనకు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో సామాజిక అస మానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ను ప్రపంచ మేధావిగా గుర్తించిది. ఆయన జయంతిని 'ప్రపంచ చెప్పక విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించడం మనందరికీ గర్వించ దగ్గ విషయం కానీ, ఇప్పటికి ఆయనను దళిత నాయకుడుగా మాత్రమే సమాజం కీర్తించడం బాధాకరం. అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన విశ్వమానవుడు. నేడు మనమంతా రాజ్యాంగం – వ్యవస్థ కల్పించిన హక్కులతో విలాస జీవితాలు అనుభవిస్తున్నాము తప్ప, ఆయన ఉద్యమ రథాన్ని ముందుకు తీసుకెళ్లడంలో విఫలమవుతున్నాము, అయినప్పటికీ అగ్రకుల పార్టీలు ఆర్థికంగా బలహీన వర్గాలకు 10శాతం ఈడబ్ల్యూఎస్, రిజర్వేషన్లు కల్పించుకొన్నాయి. ఇది వారి జనాభా కన్నా అధికం. అయినప్పటికీ వెనకడిన వర్గాలు ఈ విషయాన్ని ప్రశ్నించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో దేశంలో మెజార్టీ జనాభా గల బీసీ, ఎస్సీ, ఎస్టీలు చేయాల్సింది రాజ్యాధికార యుద్ధం తప్ప మరోటి కాదు.నేడు అన్నివర్గాల ఆత్మఘోషను వినిపించే భారత రాజ్యాంగ ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. అగ్రకుల పార్టీలు ఒకటై రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో ఉన్నాయి. రాజ్యాంగ రక్షకులు ఒకవైపు రాజ్యాంగాన్ని మార్చేందుకు సంకల్పిం చిన శక్తులు మరొకవైపుగా దేశ రాజకీయ యుద్ధం జరుగుతుంది. కావున ఎన్నికల్లో అగ్రకుల ఆధిపత్య పార్టీలకు వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార యుద్ధం చేయాలి. అప్పుడే సామాజిక, ఆర్థిక సమానత్వం సాదించబడుతుంది. స్వేచ్ఛ, పన్న సమానత్వం, సోదర భావం అనే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగుతుంది. అంబేద్కర్ కోరుకున్నది కూడా అదే. అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బల్స్ పార్టీ రాజు,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు లేగల.రవి, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్, మండల కోశాధికారి కీసరి.రాజు,మండల ఎంఎస్ పీ. పేట సమ్మలు, కార్న్ ఓంకార్,కాఫెడ్ యానిమేటర్, కేసరి.ప్రసాద్, కాఫెడ్ మండల కోఆర్డినేటర్,గొంది. కామేష్,కాఫెడ్ యానిమేటర్ పి స్వరూప రమాదేవి, ధర్మవరం ఎం పి యు పి ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు, శ్రీనివాస్,స్వరూప, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలపై ఎమ్మెల్సీ కవితకు వినతి



**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 06 :**శేరిలింగంపల్లి దివ్యాంగుల పలు సమస్యలపై బీఆర్ఎస్. రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పింఛన్ పెంపు 2016 హక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు మండలాల్లో దివ్యాంగుల సంక్షేమ భవనాలు నిర్మించాలని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి బ్యాక్ లాంగ్ పోస్టులు అన్ని శాఖల్లో భర్తీ చేయాలని దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విధంగా శాసనమండలి సమావేశంలో దివ్యాంగుల సమస్యలపై మాట్లాడాలని కోరారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, బిఆర్ఎస్. ప్రభుత్వ హయాంలోనే దివ్యాంగుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు జరిగాయని దివ్యాంగుల సంక్షేమానికి కెసిఆర్ ఎంతగానో కృషి చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.500ఉన్న పింఛన్ కెసిఆర్ ప్రభుత్వం రావడంతో ఎక్కడలేని విధంగా ప్రత్యేక రాష్ట్రంలో తొలుత రూ.1500,తర్వాత రూ.3,016 మూడోసారి 4,000 కు పెంచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం అధ్యక్షులు. మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ,ఫకీర్ సాబ్ హబీబ్ ,వెంకటరమణ ,మధు మన్యం సాగర్, రవీందర్ రెడ్డి ,లింగమ్మ, నాగమణి, ఊర్మిళ ,ప్రవీణ్, కుమార్ ,శ్రీనివాసులు ,రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 06 :**మండలంలోని ఆష్ట గ్రామ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపి బహుమతులను అందజేసిన స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ .అనంతరం పాఠశాల ప్రహరీ గోడ, సీసీ రోడ్డు పనుల ప్రారంభ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామానికి సంబధించిన లబ్దిదరులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించి, సంభందిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో ప్రారంభ అయ్యే విధంగా పనులు చేపట్టాలని అధికారులను సూచించారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి**

**గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చెయాలి**

**ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల (మన వెలుగు) డిసెంబర్ 06 :**ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తు విలేజ్ పోలీస్ అధికారులు విధిగా గ్రామాల్లో పర్యటించా లని జిల్లా ఎస్పీ సూచించారు.శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు,5 ఎస్ అమలు తీరు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసి, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి పలు సూచనలు చేసి పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసుల నమోదు,శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్థించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపర చుకుంటూ ప్రజలకు గంజాయి వలన కలుగు అనర్థాలు, మహిళ చట్టాలు, సైబర్ నేరాలు, మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు, వ్యాలరస్థులకు సీసీ కెమెరాల ఉపయోగం, నేర నియాత్రణలో సీసీ కెమెరాల ప్రముఖ్యాత గురించి అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.అనంతరం స్టేషన్ పరిధిలోని వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు,మరియు యువతకు స్పోర్ట్స్ టిషార్ట్స్ అందించిన జిల్లా ఎస్పీ .ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్, సిబ్బంది ఉన్నారు.

# బాసర ఐఐఐటి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 06 :**బాసర త్రిబుల్ ఐటీ కమిషన్ చైర్మన్ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆ కుమారి మురళి శుక్రవారం సుదర్శన్ టీవీ విద్యార్థులు అధికారులు కలిసి ముఖాముఖి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యమైన అంశాలను చర్చించారు విద్యా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్య లను విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరంగా చర్చించారు విద్యార్థుల అభిప్రాయాలు వారి అవసరాల సమాధానాలు సూచనలు అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ త్రిబుల్ ఐటీ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలనుకున్నారు గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో ప్రవేశాలు పొందారు వసతి సౌకర్యాలు కల్పించాలని అధికారులు సూచించారు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు పరీక్షలు నిర్వహణ క్యాంపస్ వాతావరణం బోధన నాణ్యత శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సాంకేతిక పరిజ్ఞానం వినియోగించు కోవాలని అన్నారు విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు సిటీలో విద్యార్థులకు తీసుకున్న విద్యార్థుల సౌకర్యాలు విద్య కోసం చైర్మన్ కి వివరించారు అనంతరం వంటగది తరగతి గదులు భారీ విగ్రహాన్ని పరిశీలించే అధికారులకు విద్యుత్ వలసిన చైర్మన్ పలు సూచనలు చేశారు వంటగదిలో ఆహ్వాన్యత పరిశుభ్రత భద్రత సప్తమనాలను పరిష్కరించారు క్లాస్ రూమ్ లో విద్యార్థులకు అందుబాటులో ఉంటే సదు పాయాలు వర్ధించర్ స్థితి బోధన సామాగ్రి సాంకేతిక గవర్నర్ల అందుబాటులో ఉంచాలని సూచించారు మ్యూజిక్ జిమ్ డాట్ డెంటల్ కోర్టు సందర్శించి భద్రత చర్యలు సిసిటీవీ సెక్యూరిటీ మంచినీటి సరఫరా పరిశీలించి శుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచిం చారు అనంతరం బాసర మండలంలోని ప్రభుత్వ పాఠశాలను విద్యా కమిషన్ చైర్మన్ చైర్మన్ సౌకర్యాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సంస్థలు చదువు విద్యార్థులందరికీ ఆయా విద్య సంస్థల విద్యార్థుల సంఖ్య వారికి అందిస్తున్న భోజనానికి సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు వంట ప్రభుత్వ నియమాలు ప్రకారం నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినిపించాలని తెలిపారు భోజన పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అనంతరం నర్సాపూర్ కేజీబీవీని సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విచిత్రమైన ఆహారం ఈ కార్యక్రమంలో విద్యార్థులు పతి ప్రొఫెసర్ గోవర్ధన్ ఐ ఎఫ్ టి మాజీ డైరెక్టర్ మురళీధర్షన్ కార్యాలయ పర్యవేక్షణ సాగి జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ మహమ్మద్ సింగ్ శ్రీనివాస్ మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి తహసిల్దార్ పవన్ చంద్ర శ్రీకాంత్ ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కంట్రోల్ డబ్బనే వారి నివాసం



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 06 :**కొందరి జీవన విధానాన్ని చూస్తే ఇంత దయానియంగా బతుకుతారా అనిపిస్తుంది భైంసా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ని కంట్రోల్ చేయడానికి పోలీసు ఉండే కంట్రోల్ డబ్బా పాత పడడంతో అందులో ఇద్దరు మానసిక రోగులు ఉంటున్నారు కంట్రోల్ డబ్బా అని వారికి అయింది దారిన వచ్చిన పోయేవారు వారికి ఆహారాన్ని అందిస్తున్నారు. ఎక్కడ నుంచి వచ్చారు అని ప్రశ్నిస్తే ఒకసారి తమది ఆంధ్ర ప్రాంతమని ఎవరు అడిగితే సమాధానం దాటి వేస్తున్నారు ఇటువంటి మానసిక రోగుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఉంది

# క్యాప్సికం తినడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా..



మార్కెట్ లో మనకు మూడు రకాలకు చెందిన క్యాప్సికం లభిస్తాయి. ఆకుపచ్చ, పసుపు రంగు, ఎరుపు రంగులో ఉండే క్యాప్సికమ్ మనకు లభిస్తుంది. అయితే పసుపు, ఎరుగు రంగు క్యాప్సికం ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక చాలా మంది కేవలం ఆకుపచ్చ రంగు క్యాప్సికమ్‌ను మాత్రమే తింటుంటారు. అయితే క్యాప్సికంను చాలా మంది కేవలం బిర్యానీ వంటకాలు లేదా మసాలా వంటకాల్లో మాత్రమే వేస్తుంటారు. కానీ దీన్ని రోజూ తినవచ్చు. క్యాప్సికమ్‌ను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు క్యాప్సికమ్‌లో ఉంటాయి. క్యాప్సికంను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

100 గ్రాముల ఆకుపచ్చ క్యాప్సికం ద్వారా మనకు సుమారుగా 20 క్యాలరీ శక్తి మాత్రమే లభిస్తుంది. కనుక అధిక బరువు తగ్గాలనుకునే వారికి క్యాప్సికం మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. దీన్ని తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా క్యాలరీలు ఎక్కువగా చేరవు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. క్యాప్సికంను తింటే మనకు ప్రోటీన్లు 0.86 గ్రాములు, కొవ్వులు 0.17 గ్రాములు, ఫైబర్ 1.7 గ్రాములు లభిస్తాయి. అలాగే వీటిని తినడం వల్ల క్యాల్షియం, ఐరన్, మెగ్నిషియం, పొటాషియం, విటమిన్లు సి, ఎ, ఇ లభిస్తాయి. ఇలా ఎన్నో రకాల పోషకాలకు ఇవి నెలవు కనుక క్యాప్సికంను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

క్యాప్సికంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. 100 గ్రాముల క్యాప్సికంను తింటే సుమారుగా 80.4 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా బయట పడవచ్చు. అలాగే చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. చలికాలంలో చర్మం పగిలే సమస్య ఉన్నవారు క్యాప్సికమ్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. దీని వల్ల చర్మం పొడిబారదు. తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. కాంతివంతంగా కనిపిస్తుంది.

ఆకుపచ్చ క్యాప్సికంను తినడం వల్ల విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. రేచీకటి సమస్య ఉన్నవారు క్యాప్సికమ్‌ను తరచూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఇక వీటిలో ఉండే విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇలా క్యాప్సికంను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని రోజూ నేరుగా తినవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# రోజుకు ఒక జామకాయను తింటే శరీరంలో జరిగే మార్పులు ఇవే..!



జామకాయలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. అయితే జామకాయలు ఇప్పుడు మనకు ఏడాది పొడవునా లభిస్తున్నాయి. కానీ సీజనల్‌గా లభించే లోకల్ జామ కాయలను తింటేనే మనకు ఎక్కువ ఫలితం ఉంటుంది. జామకాయలు లేదా పండ్లలో క్యాలరీలు తక్కువగా, పోషకాలు అధికంగా ఉంటాయి. జామకాయల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. జామకాయను కనీసం రోజుకు ఒకటి అయినా తినాలి. ముఖ్యంగా ఈ సీజన్‌లో జామకాయలను తినడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. జామకాయలను కచ్చితంగా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో చెప్పలేనన్ని లాభాలను పొందవచ్చు. జామకాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ జామకాయను తింటే మనకు సుమారుగా 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కామన్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణను అందిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం అందిస్తుంది. జామకాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని కూడా దూరం చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కనుక జామకాయను రోజుకు ఒకటి కచ్చితంగా తినాలి. డయాబెటిస్ ఉన్నవారికి జామకాయలు చేసే మేలు అంతా ఇంతా కదు. ఈ కాయలు తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. పైగా ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. కనుక ఈ కాయలను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు జామకాయలను తమ ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. జామకాయల్లో కాపర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల మన శరీరం హార్మోన్లను సరిగ్గా ఉత్పత్తి చేసేలా చేస్తుంది. దీంతో థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడుతుంది. థైరాయిడ్ ఉన్నవారు జామకాయలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. థైరాయిడ్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో వచ్చే సమస్యలు కూడా తగ్గుతాయి. జీర్ణక్రియను మెరుగు పరచడంలో జామకాయలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది విరేచనం సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అలాగే జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను సేవించడం వల్ల విరేచనాల నుంచి బయట పడవచ్చు. జామకాయల్లో మెగ్నిషియం కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. అలాగే మానసిక ప్రశాంతత లభిస్తుంది. జామకాయల్లో విటమిన్ బి6 సమృద్ధిగా ఉంటుంది. దీన్నే పైరిడాక్సిన్ అంటారు. అలాగే విటమిన్ బి3 కూడా ఉంటుంది. దీన్నే నియాసిన్ అని కూడా అంటారు.

## విజయ గణపతి దేవాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట



**కూకట్పల్లి (మనవెలుగు) డిసెంబర్ 06:**కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లోని విజయ గణపతి దేవాలయ కమిటీ చైర్మన్ రాకేష్ దంపతుల ఆహ్వానం మేరకు దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్థంభ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ విజయం అంటే విజయం సాధించడమని అర్థమని, ఈ రూపంలో వినాయకుడిని కొలిస్తే భక్తులకు ఎదురే ఉండదని అంటారని, అనుకున్న పనులు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా చక్కగా పూర్తయిపోతాయని అన్నారు. అలాగే, ఈ రూపంలోనున్న వినాయకుడిని కొలిస్తే బాధల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని అన్నారు. బుద్ధికి, సిద్ధికి నాధుడని, సకల విఙ్ణాలకి వినాయకుడు అధినాయకుడని, చదువు, ఙ్ఞానానికి, విజయానికి ప్రతీకగా, వరసిద్ధప్రదాత వినాయకుడన్నారు. వినాయకుడి కృప ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మమ్మ సిల్క్స్ వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభం



**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 06 :**కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ లోని టయోటా షోరూం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మమ్మ సిల్క్స్ వస్త్ర వ్యాపారాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాదాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా షాపు యాజమాన్యం సత్యనారాయణకి శుభాభినందనలు తెలియజేశారు. దినదినాభివృద్ధి చెందుతూ పలు శాఖలుగా విస్తరించి, ఎంతోమందికి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తూ వ్యాపారం ముందుకు సాగాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు రక్తపు జంగం గౌడ్,పాస్టర్ టిఆర్ రాజు , బర్నా బాస్, శల్వ రాజు, భాగ్య లక్ష్మి, ఘోస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 06 :** నిర్మల్ జిల్లా కేంద్రాల్లోని సెయింట్ థామస్ పాఠశాలలో శుక్రవారం వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల నూతన ఆలోచనలను ఆవిష్కరించడానికి సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డీఈవో రామారావు జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ హౌస్ కార్యక్రమాలపై అవగాహన



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 06 :** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు రిజర్వుడు ఇన్స్పెక్టర్ రామ్ నిరంజన్ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని ఒక పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం పై పోలీసుల అవగాహన కల్పించారు వినియోగిస్తున్న ఆయుధాలు వాటి వినియోగం పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు ఈ కార్యక్రమంలో బాంబు స్క్వాడ్ టీం రమేష్ రాథోడ్ రమణ తదితరులు పాల్గొన్నారు

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 06 :**దిలావర్పూర్ మండలంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహర్రావు పాదాభిషేకం చేశారు పది సంవత్సరాల్లో చేరిన అభివృద్ధి సంక్షేమ పనులను 10 నెలల్లోని చేసి చూపించిన గొప్ప సీఎం రేవంత్ రెడ్డి అన్నారు 10 సంవత్సరాలలో రూపాయలు లక్ష మాఫ్ చేయలేని టిఆర్ఎస్ పార్టీకి రైతు రుణమాఫీ పై మాట్లాడే అర్హత లేదన్నారు. ఏఎంసి చైర్మన్ బీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎడిటోరియల్


# ధృతరాష్ట్ర కౌగిలి!



మహాయుతి కూటమి నాయకుడిగా ఎంపికైన దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయాలంటూ మహారాష్ట్ర గవర్నర్ బుధవారంనాడు ఆహ్వానించడంతో పది రోజుల అనిశ్చితికి ఎట్టకేలకు తెర పడింది. కీలకమైన ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై సస్పెన్స్ వీడిపోయింది. నవంబర్ 23న ప్రకటించిన ఫలితాల్లో మహాయుతికి ఊహించనంత భారీ మెజార్టీ-288లో 230 సీట్లు లభించినా- ముఖ్యమంత్రి ఎవరన్నది పీటముడి పడడంతో ఆ కూటమికి ఘన విజయం పొందిన సంతోషం ఆవిరైనంత పనయ్యింది. అనిశ్చితి, గందరగోళంతోపాటు ముంబయి రాజకీయాల్ని పరిష్కరించడానికి ఢిల్లీ వంక చూడాల్సిన దుస్థితి మహాయుతి నేతలకు దాపురించింది. పదవుల పంపకాల్లో పేచీ బిజెపి అధిష్టానానికి కూడా తల బొప్పికట్టిందని కథనాలు వెలువడ్డాయి. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వున్న ఏక్‌నాథ్ షిండే ఆ పీఠాన్ని వదలబోనని మొరాయించడం ఒకవైపు, అత్యధిక స్థానాలు పొందిన బిజెపికే ముఖ్యమంత్రి పదవి అంటూ కమలనాథులు పట్టుబట్టడం ఓ ప్రహసనంగా మారింది. తామేమీ తక్కువ కాదంటూ ఎన్‌సిపి నేత అజిత్ పవార్ తన వాటా కోసం ఉభయ పక్షాలతోనూ బేరసారాలు సాగించారని వార్తలొచ్చాయి. మొత్తంగా మహాయుతి కూటమిలోని నేతలు పైకి నవ్వుతూ స్టేట్‌మెంట్లు ఇచ్చినా..లోనమాత్రం కుతకుతలాడిపోయారు. ఒక దశలో సిఎం కాకుండా డెప్యూటీ ఇస్తే తమకే హెూంశాఖను ఇవ్వాలని శివసేన పట్టుబట్టింది. మరోవైపు షిండే తనయుడ్ని డిప్యూటీ అని తెర మీదకు తెచ్చాక ఆ ప్రతిపాదనకు సానుకూలత రాకపోవడంతో తూచ్.. అన్నారనీ మీడియా కథనాలు.. ఇలాంటి తతంగాలన్నీ నడిచాక ఏక్‌నాథ్ షిండేతో బిజెపి నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ మంగళవారం సాయంత్రం భేటీ.. బుధవారంనాడు తొలుత బిజెపి శాసనసభాపక్షం, ఆ తరువాత మహాయుతి శాసనసభ్యుల సమావేశం .. ఇలా కథ ఒక కొలిక్కి వచ్చింది. ఎట్టకేలకు ఐదవ తేదీన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరిగినాగాని తరువాత మంత్రివర్గ కూర్పు, శాఖల కేటాయింపుల్లో ఎన్ని పేచీలు వస్తాయో, ఏ విధంగా తలెత్తి ఎలాంటి మలుపులు తిరుగుతాయో ఎవరూ చెప్పలేరు. మహాయుతి కూటమికి సంఖ్యా బలం భారీగా వున్నప్పటికీ పదవుల పంపకాల్లో విభేదాలవల్ల అది బలహీనంగానే కొనసాగుతుందని ప్రాథమిక పరిణామాలు విదితం చేస్తున్నాయి. దేశ ఆర్థిక రాజధానిగా చెప్పబడే ముంబయి నగరం, ఆ రాష్ట్రంలో ఇటువంటి అనిశ్చిత పరిస్థితి శుభస్కరం కాదు.

శివసేన పార్టీ నేడున్న పరిస్థితి చూసి పలువురు జాలి పడుతున్నారు. ఎన్నికల్లో 57 స్థానాల్లో గెలుపొందినా ఆ ఎమ్మెల్యేలను కమలనాథులు ఆ పార్టీలో కొనసాగనిస్తారా అన్నది అనేకమంది సందేహం. బీహార్‌లో జెడియుని ముక్కలు చేయడం, రామ్‌విలాస్ పాశ్వాన్ పార్టీలో చాలామందిని మింగేయడం పలువురికి గుర్తుండే వుంటుంది. స్నేహం చేసిన పార్టీలను నిర్వీర్యం చేయడమూ బిజెపి మరో ఎత్తుగడ. ఆ విధంగానే అకాలీదళ్ క్రమంగా బలహీనపడింది. హర్యానాలో చిన్న చిన్న ముక్కలుగా ఏర్పడిన ప్రాంతీయ పార్టీలను కొందరికి పదవులిచ్చి ఇంకొందరిని బెదిరించి తమ పార్టీలోకి లాక్కున్న బిజెపి చరిత్ర జగమెరిగిందే! బిజెపి ఏ పార్టీతో చెలిమి చేసినా దాని పని అయిపోయినట్టే! ఆ విషయం జెడియు, అకాలీదళ్, ఇప్పుడు శివసేన (షిండే గ్రూపు)ను చూస్తే తేటతెల్లమవుతుంది. అలాగే దాంతో పరోక్ష స్నేహం చేసిన పార్టీలు కూడా వైసిపి, బిఆర్ఎస్, బిజెడి మాదిరిగా శంకరగిరి మాన్యాలు పట్టడం ఖాయం. అది ముమ్మాటికీ ఓ సుడిగుండం. చిక్కితే అంతే సంగతులు! ఆంధ్రప్రదేశ్‌లో కూడా షిండేలున్నారని, భవిష్యత్తులో ఇక్కడా అలాంటి పరిణామాలు పునరావృతమవుతాయనీ ఇంతకుమునుపు ఊహాగానాలు వినిపించాయి. అలాంటివి భవిష్యత్తులో జరిగినా ఆశ్చర్యపడనక్కరలేదు. అధికారం, పదవీవ్యామోహం వారిని ఆ విధంగా లాక్కుపోతాయి. అయితే ఎ.పి షిండేలుగా అవుతారనుకున్న వారు మాత్రం మహారాష్ట్ర షిండే అనుభవాన్ని గుర్తెరగడం ఎంతో అవసరం. అలాగే చెలిమి చేసిన, చేస్తున్నవారూ యోచించడమూ అంతే అవసరం. అది ధృతరాష్ట్ర కౌగిలి సుమా! తస్మాత్ జాగ్రత్త!!

# జిల్లాల ఆర్థిక అసమానతలు, వెనుకబాటుతనం



ఆంధ్ర రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన అనంతరం తొలిసారిగా జిల్లాల వారీగా 26 జిల్లాల స్థూల ఉత్పత్తి గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఈ వివరాల దృష్టాంతం జిల్లాల మధ్య అసమానతలు, వెనుకబాటుతనం, సంపద కేంద్రీకరణ అలాగే వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లోను, వాటి ఉత్పత్తి విలువల్లో చోటు చేసుకుంటున్న ఆందోళనకర పరిణామాలు వాటి పర్యవసానంగా రాష్ట్ర ఆర్థిక రంగంలో ఎలాంటి మార్పులు జరుగుతున్నాయో తెలియజేస్తున్నాయి.

డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.14.39 లక్షల కోట్లుగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (ఎస్‌జిడిపి) నమోదయింది. ఇందులో వ్యవసాయ రంగం నుండి రూ.4.53 లక్షల కోట్లు, పారిశ్రామిక రంగం నుండి రూ. 3.41 లక్షల కోట్లు, సేవా రంగం నుండి రూ. 5.33 లక్షల కోట్లు ఆదాయం వచ్చిందని, అలాగే రాష్ట్ర తలసరి ఆదాయం రూ.242479 గా వుందని తెలిపింది.రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో విశాఖ జిల్లా రూ.119268 కోట్లతో మొదటి స్థానంలో ఉంది. ఆ తరువాత ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాలు రెండు, మూడు స్థానాల్లోనూ, తిరుపతి, ఏలూరు జిల్లాలు నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచాయి. అట్టడుగు ఐదు స్థానాల్లో 22 నుండి 26 స్థానాలు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, అన్నమయ్య, నంద్యాల జిల్లాలు వరుసగా ఉన్నాయి. ఈ జిల్లాల మొత్తం స్థూల ఉత్పత్తి విశాఖ జిల్లా స్థూల ఉత్పత్తికి సమానంగా ఉంది. దీన్నిబట్టి అట్టడుగున ఉన్న జిల్లాల ఆర్థిక దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. అడుగున ఉన్న ఐదు జిల్లాల్లో మూడు ఉత్తరాంధ్రలోను, రెండు రాయలసీమలో ఉన్నాయి. రాష్ట్ర సగటు స్థూల ఉత్పత్తి రూ.50135 కోట్లుగా ఉంది. 13 జిల్లాలు వాటి స్థూల ఉత్పత్తి రాష్ట్ర సగటు కంటే దిగువ స్థాయిలో ఉన్నాయి. ఇందులో ఐదు జిల్లాలు రాయలసీమకి మరో నాలుగు ఉత్తరాంధ్రకి చెందినవి.

జిల్లాల స్థూల ఉత్పత్తి విలువలను పరిశీలిస్తే జిల్లాల మధ్య తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో విశాఖ జిల్లా వాటా 9.15 శాతం ఉంటే అట్టడుగున ఉన్న అల్లూరి జిల్లా 1.16 శాతం, మన్యం జిల్లా 1.17 శాతం వాటా కలిగి వున్నాయి. 2 నుండి 3 శాతం మధ్య విజయనగరం, అన్నమయ్య, నంద్యాల, బాపట్ల, శ్రీకాకుళం, కోనసీమ జిల్లాలు ఉంటే 3 నుండి 4 శాతం వాటా మధ్య 13 జిల్లాలు ఉన్నాయి. కేవలం ఏలూరు 5.13 శాతం, తిరుపతి 5.18 శాతం, కృష్ణా 5.24 శాతం, ఎన్‌టిఆర్ జిల్లా 5.65 శాతం వాటాతో కొంత మెరుగుదలలో ఉన్నాయి.రాష్ట్ర తలసరి ఆదాయంతో జిల్లాల తలసరి ఆదా యాలను పోల్చి చూస్తే జిల్లాల మధ్య అసమానతలు ఇంకా ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది. విశాఖ జిల్లా రూ.4,83,892 తలసరి ఆదాయంతో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో కృష్ణా, మూడో స్థానంలో ఏలూరు, నాల్గో స్థానంలో ఎన్.టి.ఆర్, ఐదో స్థానంలో తిరుపతి జిల్లాలు వున్నాయి.దిగువ స్థాయిలో 5 స్థానాల్లో వరుసగా అల్లూరి, మన్యం, శ్రీకాకుళం, విజయనగరం, నంద్యాల జిల్లాలు ఉన్నాయి. రాష్ట్ర తలసరి ఆదాయం పైభాగాన 9 జిల్లాలు ఉంటే, దిగువున 17 జిల్లాలు ఉన్నాయి. ఇందులో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలే కాకుండా కాకినాడ, కోనసీమ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు కూడా వుండటం విశేషం. జిల్లాలకు సంబంధించిన స్థూల ఉత్పత్తులను, వాటికి చోదక శక్తులుగా వున్న రంగాల ఉత్పత్తులు, ఉత్పత్తి కేంద్రాలు లేదా మండలాలను పరిశీలిస్తే జిల్లాల మధ్య అసమానతలే కాకుండా జిల్లాలోనే వివిధ మండలాల మధ్య నెలకొన్న అంతరాలను కూడా గుర్తించొచ్చు. వ్యవసాయ రంగ ఉత్పత్తుల్లో రాష్ట్రంలో ఏలూరు, కృష్ణా, అనంతపురం, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలు వరుస ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఇందులో కూడా ఆ యా జిల్లాల స్థూల ఉత్పత్తిలో ఏలూరు జిల్లా 63.21 శాతం, కృష్ణా జిల్లా 47 శాతం, పశ్చిమ గోదావరి జిల్లా 44.57 శాతం వ్యవసాయం నుండి ఆదాయం వస్తున్నది. దీనికి ప్రధాన కారణం చేపలు, రొయ్యల సాగుబడి. ఉదాహరణకు 2022-23లో ఏలూరు జిల్లా స్థూల ఉత్పత్తి రూ.66834 కోట్లు. ఇందులో చేపలు, రొయ్యల ద్వారా రూ.20860 కోట్లు ఆదాయం వచ్చింది. మొత్తం జిల్లాలో 24 మండలాలు ఉంటే 11 మండలాల్లో చేపలు, రొయ్యల సాగు జరుగుతున్నది. ఇందులో కూడా కలిదిండి, ముదినేపల్లి, కైకలూరు, మండవల్లి మండలాలు చేపలు, రొయ్యల ఉత్పత్తిలో అగ్రభాగాన ఉన్నాయి.

కృష్ణా జిల్లా స్థూల ఉత్పత్తి రూ.68301 కోట్లు ఉంటే ఇందులో చేపలు, రొయ్యల నుండి రూ.20860 కోట్లు వస్తున్నది. మొత్తం 25 మండలాల్లో కేవలం నందివాడ, మచిలీపట్నం, కృతివెన్ను, నాగాయలంక, బంటుమిల్లి మండలాల నుండే రొయ్యలు, చేపల నుండి అత్యధిక ఆదాయం వస్తున్నది. చేపలు, రొయ్యల ఉత్పత్తుల్లో మరో ముఖ్యమైన జిల్లా పశ్చిమగోదావరి.ఈ జిల్లాలో మొత్తం 20 మండలాలు ఉన్నాయి. ఈ జిల్లా స్థూల ఉత్పత్తి రూ 51078 కోట్లు. ఇందులో 9 మండలాల నుండి చేపలు, రొయ్యల నుండి రూ.15859 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ జిల్లాలో కూడా పెనుగొండ, ఆకివీడు, ఇరగవరం, ఎలమంచిలి, గణపవరం, భీమవరం మండలాలు అగ్రభాగంలో ఉన్నాయి. ఆ తరువాత ఉండి, ఆచంట, కాళ్ల మండలాలు ఉంటాయి.అనంతపురం జిల్లా వ్యవసాయ ఉత్పత్తిలో ముఖ్యంగా ఆహార పంటలైన తృణధాన్యాలు, పప్పుల ఉత్పత్తిలో రాష్ట్రంలో అగ్ర శ్రేణిలో ఉంది. ఈ జిల్లా స్థూల ఉత్పత్తి రూ.63767 కోట్లు ఉంటే ఇందులో ఆహార పంటల నుండి రూ.19116 కోట్లు వస్తున్నది. నెల్లూరు జిల్లా ఆహార పంటలు, పశు పోషణ (పౌల్ట్రీ, పాలు, మాంసం), చేపలు, రొయ్యల మిశ్రమంగా ఉంది. మరో ముఖ్యమైన అంశం రొయ్యలు, చేపల ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఏలూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మరో మార్పు కూడా చోటు చేసుకుంటున్నది. ఈ జిల్లాలు చేపలు, రొయ్యల తరువాత పశుపోషణ నుండి అత్యధిక ఆదాయం పొందుతున్నాయి. దీంతో ఈ జిల్లాల్లో ఆహార పంటల సాగు గణనీయంగా పడిపోతున్నది. రాష్ట్రంలో చాలా జిల్లాలో ఈ పరిణామం మనకి కన్పిస్తున్నది. ఈ మార్పు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ, భూ కేంద్రీకరణ పర్యావరణ సమస్యలను ముందుకు తెస్తున్నది.

జిల్లాల పారిశ్రామిక అభివృద్ధి పరిశీలిస్తే చాలా విచిత్ర పరిస్థితి కనిపిస్తున్నది. విశాఖ పట్నం జిల్లా రాష్ట్రంలో పారిశ్రామికీకరణలో అనేక దశాబ్దాల నుండి ముందు భాగంలో ఉంది. రాష్ట్ర పారిశ్రామిక ఉత్పత్తిలో సుమారు 20 శాతం వాటా కలిగి ఉంది. రెండో స్థానంలో తిరుపతి, మూడో స్థానంలో అనకాపల్లి, నాల్గో స్థానంలో ప్రకాశం, ఐదో స్థానంలో ఎన్‌టిఆర్, ఆరో స్థానంలో కాకినాడ జిల్లాలు ఉన్నాయి. ఈ ఆరు జిల్లాలే రాష్ట్ర పారిశ్రామిక ఉత్పత్తిలో సుమారు 50 శాతం వాటా కలిగి ఉంటే మరో 11 జిల్లాలు కేవలం 20 శాతం ప్రాతినిధ్యానికే పరిమితమయ్యాయి.విశాఖ జిల్లా మినహా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు రాయలసీమ జిల్లాలైన చిత్తూరు, అన్నమయ్య, నంద్యాల జిల్లాలతో పాటు మధ్య కోస్తాలోని బాపట్ల, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, పల్నాడు జిల్లాలు పారిశ్రామికంగా బాగా వెనుకబడి ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తిలో ముందు వరుసలో ఉన్న జిల్లాలను పరిశీలిస్తే రెండో స్థానంలో ఉన్న తిరుపతి ప్రధానంగా శ్రీ సిటీ కేంద్రంగా ఉన్న పరిశ్రమలే కీలకం. మిగిలిన జిల్లాలో పారిశ్రామికీకరణ గుర్తించదగిన స్థాయిలో ఎక్కడా కనిపించదు. అలాగే అనకాపల్లి జిల్లాలో ఫార్మా, రసాయన పరిశ్రమల కేంద్రంగా పరవాడ, అచ్యుతాపురం, రాంబిల్లి, నక్కపల్లి మండలాలకే పరిమితమై ఉంది. జిల్లా స్థూల ఆదాయంలో సగ భాగం ఈ నాలుగు మండలాల పరిశ్రమల నుండే వస్తున్నది. ఈ రెండు జిల్లాలు రాష్ట్రంలో వస్తు తయారీకి ప్రధాన పారిశ్రామిక కేంద్రాలుగా ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లో గ్రానైట్ మైనింగ్, మద్దిపాడులో ఉన్న పారిశ్రామిక గ్రోత్ సెంటర్, సింగరాయకొండలో రొయ్యల పరిశ్రమ ముఖ్యమైనవి. మొత్తం జిల్లా పారిశ్రామిక ఉత్పత్తిలో ఈ మూడు మండలాలలో ఉన్న గ్రానైట్, రొయ్యల పరిశ్రమలే 65 శాతం ఉత్పత్తి విలువ కలిగి ఉన్నాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో నిర్మాణ రంగం కేంద్ర బిందువుగా ఉంది. వస్తు తయారీ రంగం నామమాత్రంగా ఉంది. సత్యసాయి, కాకినాడ, తూర్పు గోదావరి, గుంటూరు, కడప, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక్కో జిల్లాలో ఒక్కో ప్రాంతంలో కొద్ది పరిమాణంలో కొన్ని పరిశ్రమలు నెలకొన్నాయి. ఈ కేంద్రాలు ఆ జిల్లాల ప్రజల జీవితాలను ప్రభావితం చేసేలా లేవు.సేవా రంగంలో జిల్లా కేంద్రాలు ఆధారంగా పెద్ద నగరాల చుట్టూ ఆర్థిక కార్యకలాపాల కేంద్రీకరణ కొనసాగుతున్నది. ఎన్‌టిఆర్ జిల్లా 61.68 శాతం, గుంటూరు జిల్లా 57.63 శాతం, విశాఖపట్నం 49.68 శాతంతో ఆయా జిల్లా స్థూల ఉత్పత్తిలో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అల్లూరి, మన్యం, బాపట్ల, అనకాపల్లి, అన్నమయ్య జిల్లాలు సేవా రంగంలో అట్టడుగున ఉన్నాయి. 15 జిల్లాలు వాటి జిల్లా స్థూల ఉత్పత్తిలో సేవా రంగం వాటా 35 శాతం లోపే ఉన్నాయి. రియల్ ఎస్టేట్, రవాణా, బ్యాంకింగ్, కార్యకలాపాలు సేవా రంగ విలువలో సగ భాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రజలకు వచ్చే ఆదాయాలను బట్టి ఈ రంగ విస్తరణ జరుగుతుంది. కానీ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో సేవా రంగం వాటా 44.13 శాతం నుండి 40.16 శాతానికి క్షీణించింది. అత్యధిక జిల్లాల్లో ఇదే పరిస్థితి చోటుచేసుకున్నది.

స్థూలంగా గడిచిన పదేళ్లల్లో రాష్ట్ర అర్థిక వ్యవస్థల్లో వ్యవసాయ పారిశ్రామిక, సేవా రంగాలు తీవ్ర మార్పులకు గురయ్యాయి. కొన్ని జిల్లాల్లో వ్యవసాయ రంగంలో దాని అనుబంధ రంగాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతూ వస్తున్నది. ముఖ్యంగా పశుపోషణ (పౌల్ట్రి, పాలు, మాంసం), చేపలు, రొయ్యలు ఉత్పత్తి పెరుగుదల వల్ల వ్యవసాయ ఉత్పత్తి విలువ పెరుగుతున్నది. ఫలితంగా రాష్ట్ర జిడిపిలో 2014-15లో 30.39 శాతం వ్యవసాయ రంగం వాటా ఉంటే 2023-24కి 34.14 శాతానికి పెరిగింది. ఆహార పంటలు దారుణంగా పడిపోతున్నాయి. దీని నుండి వచ్చే ఆదాయం కూడా క్షీణిస్తున్నది.

పారిశ్రామిక రంగం ఎదుగుబొదుగు లేకుండా 25.69 శాతానికే పరిమితమైంది. ముఖ్యంగా వస్తు తయారీ రంగంలో పెరుగుదల లేదు. కేవలం 4 జిల్లాల్లో అదీ కొన్ని మండలాలకే పారిశ్రామికీకరణ పరిమితమైంది. ప్రభుత్వ ప్రకటనలకు భిన్నంగా వాస్తవ పారిశ్రామికాభివృద్ధి ఉంది.

రాష్ట్ర విభజన అనంతరం కూడా వెనుకబడిన జిల్లాలు రాష్ట్ర విభజన పూర్వ స్థితిలోనే కొనసాగుతున్నాయి. వివిధ జిల్లాల స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయాల్లో ఇది స్పష్టంగా కన్పిస్తున్నది. జిల్లాల మధ్య అంతరాలు తగ్గకపోగా వ్యవసాయ రంగ ఉత్పత్తి పెరిగినా వ్యవసాయ రంగంపై ఆధారపడ్డ ప్రజల ఆదాయాలు పడిపోవడం, ఉపాధి కోల్పోవడం చోటు చేసుకుంటున్నది. భూ కేంద్రీకరణ పెరుగుతూ వ్యవసాయ రంగంలో పెట్టుబడి చొచ్చుకుపోతున్నది. సహజ వనరులు, ప్రభుత్వ ఆస్తుల కేంద్రీకరణగా కొన్ని ప్రాంతాల్లో పారిశ్రామిక పెట్టుబడి విస్తరిస్తున్నది. ఈ ఆందోళనకర పరిస్థితులను రూపుమాపే దిశగా ప్రస్తుత చంద్రబాబు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోగా%ొ%స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 పేరుతో చేపట్టబోతున్న విధానాలు%ొ%జిల్లాల మధ్య, జిల్లాల్లోని మండలాల మధ్య, ప్రజల మధ్య తీవ్ర ఆర్థిక అసమానతలను పెంచుతాయనటంలో ఎలాంటి సందేహం లేదు.

# అదాని సేవలో ఆ ముగ్గురు

ఒప్పందం ప్రకారం 3,000 మె.వా అదాని సౌర విద్యుత్ సరఫరాను సెకి గత సెప్టెంబరులో ప్రారంభించాలి. అయితే, అది వాయిదా పడింది. వచ్చే జనవరి నుంచి సరఫరా ప్రారంభమవుతుందని సెకి తెలిపింది. ఆ విద్యుత్ సరఫరా జరగాలంటే, అదాని ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభించాలి. ప్రసారం చేసేందుకు పిజిసిఐఎల్ (పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)తో అవసరమైన ప్రసార సామర్థ్యం కోసం కాంట్రాక్టు చేసుకోవాలి. రాష్ట్రంలో పంపిణీకి అవసరమైన సబ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలి. వీటిలో ఏది జరగకపోయినా సరఫరా చేయటానికి వీలుండదు. అదాని ప్రాజెక్టు వాణిజ్యపరంగా ఉత్పత్తిని ప్రారంభించే తేదీ (సిఒడి) నుండి లభ్యమయ్యే విద్యుత్‌ను తీసుకునేలా డిస్కాములు చూడాలని పవర్ సప్లై అగ్రిమెంట్ (పిఎస్ఎ-ఆర్టికల్ 3.1.1)లో పేర్కొన్నారు. అదేవిధంగా, డిస్కాములు సిఒడి నుండి రాష్ట్ర సరిహద్దుల్లో పిజిసిఐఎల్, ఎపి ట్రాన్స్‌కో అనుసంధానం ఉన్న చోటు నుండి రాష్ట్రంలోకి ఆ విద్యుత్ సరఫరా జరిగేట్లు చూడాలి. ఈ ఏర్పాట్లు ముందుగానే ప్రారంభించి, సిఒడి నాటికి పనిచేసేలా ఉండాలి.

ఈ విద్యుత్ ప్రసారం, పంపిణీకి డిస్కాములు తాము చేయించాల్సిన ఏర్పాట్లు చేయించుకుంటే, అదాని ప్రాజెక్టు సకాలంలో సిఒడి సాధించలేకపోతే, ఆ ఏర్పాట్లు ఆ ప్రాజెక్టు ఉత్పత్తి ప్రారంభించే వరకు నిరుపయోగంగా ఉంటాయి. అయినా, ప్రసార, పంపిణీకి కాంట్రాక్టు చేసిన మేరకు చార్జీలను డిస్కాములు చెల్లించాలి. అదేవిధంగా, అదాని ప్రాజెక్టు అంగీకరించిన 28 శాతం కెపాసిటీ యుటిలైజేషన్ ఫ్యాక్టర్ (సియుఎఫ్-ఉత్పత్తి సామర్థ్యం వినియోగం) కన్నా తక్కువగా ఉత్పత్తి చేసినా, ఉత్పత్తి తగ్గిన మేరకు ప్రసార, పంపిణీ సామర్థ్యాలలో ఉపయోగించుకోలేని సామర్థ్యానికి కూడా డిస్కాములు చార్జీలు చెల్లించుకోవాల్సి వస్తుంది. అందువల్ల, సిఒడి, ప్రసార, పంపిణీ సామర్థ్యాల లభ్యత ఒకేసారి జరగాలి. అదాని ప్రాజెక్టు నిర్ణీత గడువులో సిఒడిని సాధించలేకపోతే, డిస్కాములకు జరిమానా చెల్లించాలని షరతు విధించలేదు. సెకికి, అదానికి మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) నిబంధనల ప్రకారం సిఒడి సాధించేందుకు సెకి డిస్కాములకు తెలియజేస్తూ గడువును పొడిగించవచ్చునని పిఎస్ఎలో (ఆర్టికల్ 2.1.4) పేర్కొన్నారు. అంటే, అదాని ప్రాజెక్టు సిఒడి సాధించే వరకు డిస్కాములు విద్యుత్ సరఫరా కోసం ఎదురు చూడాల్సిందే. నష్టపోవాల్సిందే. 7000 మె.వా. కొనుగోలుకు సెకితో చేసుకున్న ఒప్పందం రాష్ట్ర అవసరాలను తీర్చే విధంగా గాక, అదాని నెలకొల్పే ప్రాజెక్టుల సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు వీలు కల్పించే రీతిలోనే ఉంది.

కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) జారీ చేసిన జిఎన్ఎ రెగ్యులేషన్లు అమలులోకి వచ్చాక 100 శాతం ఐఎస్‌టిఎస్ చార్జీల మినహాయింపు సాధ్యం కాకపోవచ్చునని డిస్కాములు ఆందోళన చెందుతున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ఈ అంశాన్ని దక్షిణాది విద్యుత్ రెగ్యులేటర్ల వేదిక (ఎసిఆర్ఎఫ్) సమావేశంలో చర్చించి, దానిపై ఒక వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేసినట్లు గత ఆగస్టు 13న ఎపిఈఆర్‌సి రాష్ట్ర ప్రభుత్వానికి, మూడు డిస్కాంలకు రాసిన లేఖలో పేర్కొంది. జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్ఎ) రెగ్యులేషన్ల ప్రకారం సాధ్యమయ్యే వాటిలో నూరు శాతం మినహాయింపు ఒకటని కమిటీ పేర్కొంది. అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలకు (ఐఎస్‌టిఎస్) నూరు శాతం మినహాయింపు పొందటానికి సెకి బాధ్యత తీసుకొనకపోతే, ఈ మినహాయింపు పొందేందుకు రాష్ట్ర గ్రామీణ వ్యవసాయ విద్యుత్ పంపిణీ కంపెనీ దరఖాస్తు చేసుకోవచ్చునని ఎపిఈఆర్‌సి (ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్) ఆ లేఖలో తనంత తాను సలహా ఇచ్చింది. పిఎస్ఎకి ఎపిఈఆర్‌సి గత ఏప్రిల్ 20న ఆమోదం తెలిపింది. జిఎన్ఎ రెగ్యులేషన్లు అంతకన్నా చాలా కాలం క్రితమే అమలులోకి వచ్చాయి. ఈ అంశాన్ని పరిశీలించకుండానే, మినహాయింపు పొందాల్సిన బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత లేకుండానే ఎపిఈఆర్‌సి పిఎస్ఎకి ఆమోదం తెలిపి, ఆ తరువాత నాలుగు నెలలకు ఇలా ఉచిత సలహా ఇచ్చింది. అన్ని అంశాలను, పిఎస్ఎను కూడా సమగ్రంగా పరిశీలించి పిపిఎలో, పిఎస్ఎలో సముచిత మార్పులు చేయించటంలో ప్రభుత్వ వైఫల్యంతో పాటు, నియంత్రణ కమిషన్‌గా ఎపిఈఆర్‌సి వైఫల్యం కూడా దీనితో స్పష్టమవుతున్నది. కమిషన్ సలహా చేతులు కాలాక ఆకులు పట్టుకోండనే రీతిలో ఉంది.

సెకి టెండరులో ఎంపికైన ఉత్పత్తిదారుకు (అదాని గ్రూపు) టెండరు వేసిన ఉత్పత్తి సామర్థ్యానికి సమానమైన అదనపు ఉత్పత్తి సామర్థ్యాలను కేటాయించేందుకు కేంద్ర నూతన, పునరుత్పత్తి ఇంధన మంత్రిత్వ శాఖ గ్రీన్ షూ ఆప్షన్ పేరుతో వీలు కల్పిస్తూ చాలా కాలం క్రితమే ప్రకటన చేసింది. దీనికి సంబంధించి అదాని, సెకీ మధ్య పిపిఎలో ఎలాంటి నిబంధనలు పొందుపర్చారో, వాటి ప్రభావం డిస్కాంలపై ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.

అదాని ప్రాజెక్టు నుండి 7000 మె.వా సౌర విద్యుత్‌ను డిస్కాములకు అవసరమున్నా లేకపోయినా నిబంధనల ప్రకారం కొని తీరాల్సిందే. మిగులు ఉంటే దానిని మార్కెట్లో అమ్ముకోవచ్చనేది ఒక వాదన. మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ సూత్రం ప్రకారం అత్యధిక అస్థిర చార్జీలు ఉన్న థర్మల్ విద్యుత్ మిగులుగా తేలుతుంది. సౌర విద్యుత్‌ను మిగులు విద్యుత్‌గా చూపి మార్కెట్లో అమ్ముకొనేందుకు ఆ సూత్రం ప్రకారం వీలుండదు. గ్రామీణ వ్యవసాయ విద్యుత్ పంపిణీ కంపెనీ ద్వారా 7000 మె.వా విద్యుత్‌ను పంపిణీ చేస్తే, రాష్ట్రంలో వ్యవసాయ అవసరాలకు అది సరిపోవచ్చు. అలాంటి ఏర్పాటు వల్ల తలెత్తే ఇబ్బందులు, ప్రస్తుతమున్న మూడు డిస్కాములకు, వాటి వినియోగదారులకు వాటిల్లే నష్టాలను గతంలోనే వివరించాము. ఎపిఈఆర్‌సి పునరుత్పత్తి విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్‌పిపిఒ) ఉత్తర్వు కింద నిర్దేశించిన కనీస లక్ష్యానికి మించి సౌర విద్యుత్ వంటి ఆర్ఇని డిస్కాము కొనుగోలు చేస్తే, అదనంగా కొనుగోలు చేసిన విద్యుత్‌కు పునరుత్పత్తి ఇంధన సర్టిఫికెట్లను (ఆర్ఇసి) పొంది, అమ్ముకోవచ్చు. ఆ సరిఫికెట్ల అమ్మకానికి ఉన్న పరిమితులకు తోడు, అలా అమ్ముకొనటం వల్ల వచ్చే ఆదాయం అదాని సౌర విద్యుత్ వల్ల వాటిల్లే భారీ నష్టాన్ని సర్దుబాటు చేసుకొనేందుకు ఏ మూలకూ చాలదు. పైగా, సౌర విద్యుత్‌ను కొనుగోలు చేయటం రాష్ట్రంలో అవసరాలను తీర్చడానికి తప్ప ఆర్ఇసి సర్టిఫికెట్ల కోసం కాదు.